

రైతుపై ఇసుక మాఫియా దాడి

మిడ్జిల్, అక్టోబరు 1: మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ గ్రామ శివారులో సోమవారం అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోబోయిన రైతుపై ఇసుక మాఫియా దాడి చేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రం సమీపంలోని వెలుగొమ్ముల రోడ్డులోని దుందుభీ వాగు నుంచి సోమవారం రాత్రి ఇసుకను తరలించేందుకు అధిక సంఖ్యలో ట్రాక్టర్లు వచ్చాయి. ఈ విషయమై కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో ట్రాక్టర్లన్నీ అక్కడి నుంచి తీసుకెళ్లారు. పోలీసులు వచ్చినప్పుడు ఒక ట్రాక్టర్ ఉండటంతో దానిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక తరలింపు విషయాన్ని పోలీసులకు తెలిపి, ట్రాక్టర్‌ను పట్టించాడనే కోపంతో అదే గ్రామానికి చెందిన కృష్ణయ్య, సాగర్, లక్ష్మయ్య, నాగరాజు, హరీశ్, ఆంజనేయులు తనపై దాడి చేశారని రైతు సురేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించుకుని, మంగళవారం జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాడు. విచారణ చేసి, కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

దారులన్నీ ఇంటివైపే

- పాఠశాలలకు దసరా సెలవులు
- విద్యార్థులతో కిటకిటలాడిన బస్టాండ్లు

అచ్చంపేట, అక్టోబరు 1 : నేటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడంతో మంగళవారం సాయంత్రం నుంచే విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఇంటిదారి పట్టారు. గురుకుల, ఆశ్రమ పాఠశాలలతో పాటు వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు తమ తమ సామగ్రితో ఇంటికి వెళ్లేందుకు ఒక్కసారిగా బస్టాండ్‌కు రావడంతో విద్యార్థులతో బస్టాండ్ రద్దీగా మారింది. రహణా సౌకర్యం లేనివారు ద్విచక్ర వాహనాలపై తరలివెళ్లారు. మొత్తంమీద గ్రామాలకు విద్యార్థులు తరలి వస్తుండడంతో పల్లెలు పిల్లలతో కళకళలాడుతున్నాయి.



రద్దీగా మారిన అచ్చంపేట బస్టాండ్



అచ్చంపేట పాత బస్టాండ్ వద్ద బస్సు కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు, విద్యార్థులు



ఆటోల్లో స్వగ్రామాలకు బయలుదేరుతున్న విద్యార్థులు

టైగర్ సఫారీ పునఃప్రారంభం

- మూడు కొత్త వాహనాలకు పూజలు చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

మన్ననూర్, అక్టోబరు 1 : మూడు నెలల విరామం తర్వాత నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ పులుల అభయారణ్యంలోని పర్హాబాద్ చౌరస్తా వద్ద టైగర్ సఫారీ టూర్ ను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ యేడాది కొత్తగా వచ్చిన మూడు సఫారీ వాహనాలకు మంత్రి పూజలు నిర్వహించి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. టైగర్ సఫారీ లో నేచరల్ గైడ్లు, డ్రైవర్లుగా ఉపాధి పొందుతున్న చెంచులతో కలిసి ఫొటోలు దిగి మాట్లాడారు. నల్లమలలో పర్యావరణహిత ఏకో టూరిజాన్ని అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో రోహిత్ గోపిడి, ఎఫ్‌డీవో రామమూర్తి, మన్ననూరు రేంజ్ అధికారి దేవజ, డీఆర్‌వో రవి కుమార్, అచ్చంపేట మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులు, ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ మాధవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



జెండా ఊపి, వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనరసింహ

ఉదయం నుంచే సఫారీ

జంగల్ సఫారీ వాహనాల సర్వీసులు ఉదయం 6:30 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పెంచుతున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట డీఎఫ్‌వో రోహిత్ గోపిడి తెలిపారు. టైగర్ సఫారీ పునఃప్రారంభం సందర్భంగా ఫరహాబాద్ చౌరస్తా వద్ద వాహనాల డ్రైవర్లు, చెంచు నేచురల్ గైడ్లు, స్థానిక అటవీ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. పర్యాటకులతో డ్రైవర్లు, నేచురల్ గైడ్లు గౌరవంగా మసలుకోవాలని చెప్పారు. డ్రైవర్ల వేతనాలను రూ.12,000 నుంచి రూ.19,000లకు పెంచుతున్నట్లు తెలిపారు. ఒక వాహనంలో ఏడుగురికి మించి తీసుకెళ్లొద్దన్నారు. అడవిలో వన్యప్రాణులను చూసేందుకు పర్యాటకులు వాహనం దిగొద్దని, సిగరెట్లు కాల్చడం నిషేధమని, ప్లాస్టిక్ వస్తువులను తీసుకెళ్లొద్దని చెప్పారు. అందుకు డ్రైవర్లే బాధ్యత వహించాలన్నారు. ఇటీవలి వర్షాలకు బురదమయమైన దారిని సరిచేయాలని స్థానిక రేంజ్ బీట్ అధికారులను ఆదేశించారు.

మామిడి రైతుకు మంచి రోజులు

- ఉమ్మడి పాలమూరును క్లస్టర్‌గా ఎంపిక చేసిన కేంద్రం
- రూ.100 కోట్ల బడ్జెట్ కేటాయింపు
- తెగుళ్ల నివారణపై అవగాహన
- నాణ్యమైన అధిక దిగుబడే లక్ష్యం
- దళారులు లేకుండా రైతులు నేరుగా పంటను అమ్ముకునే అవకాశం
- ఉమ్మడి జిల్లాలో 57 వేల ఎకరాల్లో తోటల సాగు



కొల్లాపూర్, అక్టోబరు 1: మామిడి రైతులకు మంచి రోజులు రానున్నాయి. భవిష్యత్‌లో ప్రపంచ ఫ్రూట్ మార్కెట్లో కొల్లాపూర్ మామిడి పోటీ పడనుంది. ఇప్పటికే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పాలమూరు జిల్లా కొల్లాపూర్ మామిడి మరో అడుగు ముందుకేసి, మరింత తీపిని పంచనుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల దేశవ్యాప్తంగా భౌగోళిక వాతావరణ పరిస్థితులు, నీటి వసతి కలిగి, పంటకు అనుకూలమైన స్థలాల్లో 53 ఉద్యానవన తోటలను అభివృద్ధి చేసేందుకు క్లస్టర్లుగా ఎంపిక చేసింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పాలమూరు జిల్లాను మామిడి తోటల కోసం ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లాను మెగా క్లస్టర్‌గా గుర్తించి, అభివృద్ధి కోసం రూ.100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా 57 వేల ఎకరాల్లో మామిడి తోటలను రైతులు సాగు చేస్తున్నారు. 17,284 మంది రైతులు వాటిపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. వీరు ఏటా 2.29 లక్షల టన్నుల మామిడిని దిగుబడి చేస్తున్నారు.

క్లస్టర్‌తో రైతులకు అవగాహన

మామిడి మెగా క్లస్టర్ ప్రధాన ఉద్దేశం ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా మామిడి రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, వారికి సలహాలు సూచనలు ఇస్తుంది. దాంతో పాటు కొత్తగా తోటలు పెట్టే వారికి నర్సరీల నుంచి మొక్కలు ఇప్పించడం, నాటిన తర్వాత మొక్కలను పెంచడంతపై అవగాహన కల్పిస్తుంది. నాలుగు సంవత్సరాల తరువాత కోత దశకు వచ్చే వరకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తుంది. అధిక దిగుబడితో పాటు నాణ్యమైన పంట, మంచి సైజ్‌లో కాయ వచ్చేలా రైతులకు సూచనలు ఇస్తారు. క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి తోటలను పరిశీలించి, అవగాహన కల్పిస్తారు.



కొల్లాపూర్‌లోని మామిడి తోట

పైలెట్ ప్రాజెక్టు కింద మొదటి దశలో పెద్దకొత్తపల్లి ఎంపిక

ఉమ్మడి పాలమూరు జిల్లాకు మంజూరైన మెగా క్లస్టర్‌లో భాగంగా ముందుగా పైలట్ ప్రాజెక్టు కింద నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలంలోని చెన్నపురావుపల్లి, కల్వకోలు గ్రామాల్లో 1,000 ఎకరాల్లో తోటలపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. మామిడి కాయలను ప్యాక్ హౌస్‌లో కడిగించి, సైజుల వారీగా విభజించి, బాక్స్‌లలో ప్యాకింగ్ చేయిస్తారు. తద్వారా ఇక్కడి మామిడిని ప్రపంచ మార్కెట్‌లో విక్రయించుకునేలా ఉద్యానవన శాఖ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఈ మెగా క్లస్టర్ కాల పరిమితి నాలుగు సంవత్సరాల వరకు ఉంటుంది. ప్రతీ సంవత్సరం రెండు వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చనున్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి తేనె మంచు, నల్ల తామర పురుగు మామిడి తోటలను దెబ్బతీసింది. దాంతో దిగుబడి తగ్గింది. ఇకపై క్లస్టర్ పని విధానంతో రైతుల కష్టాలు తీరనున్నాయి.

40 నుంచి 50 శాతం వరకు సబ్సిడీ

మామిడి రైతులకు గడిచిన పది సంవత్సరాల నుంచి ఎలాంటి సబ్సిడీ పథకాలు అందేవి కావు. క్లస్టర్ ఏర్పాటు వల్ల 40 నుంచి 50 శాతం వరకు ఎరువులు, క్రిమి సంహారక మందులు రాయితీపై లభించనున్నాయి. రైతులు మొక్కల కత్తిరింపు సమయంలో తీసుకునే పరికరాలపైనా సబ్సిడీ వర్తిస్తుంది.

నేరుగా రైతులే విక్రయించుకునే అవకాశం

దిగుబడిని ప్రపంచ మార్కెట్లో విక్రయించుకునేలా క్లస్టర్ ఆధ్వర్యంలో అపేడా ఎక్స్‌పోర్టు వారిచే ఫిబ్రవరిలో జిల్లా కేంద్రంలో రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారు. రైతులు ఎక్కడ ధర వస్తే అక్కడ విక్రయించుకునేలా ఏర్పాటు చేస్తారు. దాంతో మధ్య దళారులు లేకుండా రైతులు రేట్లు తమకు నచ్చితేనే విక్రయించుకునే అవకాశం ఏర్పడనుంది.

హర్షణీయం



కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాను మామిడి క్లస్టర్‌గా గుర్తించడం హర్షించదగ్గ విషయం. రైతులు అధిక దిగుబడి, నాణ్యమైన పంట సాధించడంతో పాటు అధిక లాభాలు పొందేలా క్లస్టర్ పని చేయనుంది. రైతులతో కలిసి నేరుగా క్షేత్రస్థాయిలో పర్యటించి, జాగ్రత్తలు, సస్యరక్షణ గురించి వివరించనున్నారు.

- లక్ష్మణ్, ఉద్యానవన శాఖ అధికారి

మేలు కలుగనుంది



కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాను మామిడి మెగా క్లస్టర్‌గా గుర్తించడంతో రైతులకు మేలు కలుగనుంది. గడిచిన ఐదు సంవత్సరాల నుంచి రైతులకు నష్టాలే మిగిలాయి. తేనే మంచు, నల్ల తామర పురుగుతో పూత దశలోనే రాలిపోయాయి. ఈ క్లస్టర్ వల్ల రైతులకు భారీ లాభాలు రాకున్నా నష్టాలు రాకుంటే సరి.

- పెబ్బేటి కృష్ణయ్య, సింగిల్‌విండో చైర్మన్, కొల్లాపూర్

కొనలేం.. తినలేం..

- ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు
- ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్న తోటలు
- తగ్గిన దిగుబడి.. ఏపీ నుంచి కూరగాయల దిగుమతి



విక్రయానికి ఉంచిన కూరగాయలు

వనపర్తి అర్బన్, అక్టోబరు 1: గత నెలలో కురిసిన భారీ వర్షాలు కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వానలకు తోటలు దెబ్బతినడంతో దిగుబడి తగ్గి, ధరలు పెరిగాయి. ఈ సమయంలో ధరలు తగ్గాల్సి ఉండగా, డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి లేకపోవడంతో కర్నూల్, అనంతపురం వంటి ప్రాంతాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ధరలు రెట్టింపయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో కిలో టమాట రూ.50 నుంచి రూ.60 వరకు విక్రయిస్తున్నారు. మిగతా కూరగాయలదీ అదే పరిస్థితి ఉంది. దాంతో వాటిని కొనేందుకు పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆకుకూరలదీ అదే పరిస్థితి..

కూరగాయలకు తోడు ఆకుకూరల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. పాలకూర, చుక్క కూర, తోట కూర, పుంటి కూర, కొత్తిమీర, పుదీనా ఇలా అన్నీ రూ.20కి మూడు కట్టలకు మించి ఇవ్వడం లేదు. దీంతో ఆకుకూరలు కూడా కొనే పరిస్థితి లేదని పేదలు వాపోతున్నారు. ఆదివారం నిర్వహించే సంతలో రేట్లు కొంత తగ్గినా, మిగతా రోజుల్లో రూ.20 నుంచి రూ.30 వరకు పెంచేస్తున్నారని అంటున్నారు. అధికారులు చర్యలు తీసుకుని, రేట్లు పెరగకుండా చూడాలని సామాన్యులు కోరుతున్నారు.

ధరలు ఇలా..

ప్రస్తుతం మార్కెట్లో పచ్చిమిర్చి కిలో రూ.40కి అమ్ముతున్నారు. కాకరకాయ రూ.60, వంకాయ రూ.40, బెండకాయ రూ.50, దొండ రూ.40 , ఆలు గడ్డ రూ.40, చిక్కుడు రూ.60, క్యారెట్ రూ.50, బీట్‌రూట్ రూ.50, బీరకాయ రూ.50కి అమ్ముతున్నారు.

సాగు చేసే రైతులు తగ్గుతున్నారు

ఇటీవల కురిసిన అధిక వర్షాలకు తోటలకు నష్టం వాటిల్లింది. అకాల వర్షాలతో ముందుగా వేసిన తోటలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో కొరత ఏర్పడి, కూరగాయల ధరలు మండుతున్నాయి. రెగ్యులర్‌గా కూరగాయలు పండించే రైతులు కూడా ఇటీవల ఇతర పంటలు వేస్తున్నారు. అది కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. కూరగాయల విత్తనాల రేట్లు అధికంగా పెరగడంతో వాటిని సాగు చేసే రైతులు తగ్గుతున్నారు.

- నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి

వర్షాలతో తోటలు దెబ్బతిన్నాయి



30 ఏళ్ల నుంచి ఆకుకూరలు సాగు చేస్తున్నా. ఇటీవల కురిసిన వర్షాలకు తోటలు దెబ్బతిన్నాయి. వర్షాలు పడినప్పుడు ఆకుకూరలు పండించడం చాలా ఇబ్బందిగా ఉంది. ప్రస్తుతం మార్కెట్లో ఆకుకూరలకు చాలా డిమాండ్ ఉంది. వ్యాపారులు మా దగ్గర తక్కువకు కొని, మార్కెట్లో రూ.20కి మూడు కట్టలు అమ్ముతున్నారు.

- భాగ్యమ్మ, మహిళా రైతు, మర్రికుంట



విద్యుత్ దీపాల వెలుగులో జోగులాంబ ఆలయం

రేపటి నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

ఐదో శక్తిపీఠం అలంపూర్ జోగుళాంబదేవి అమ్మవారి ఆలయంలో దసరా పండగను పురస్కరించుకొని ఈనెల మూడో తేదీ నుంచి 12వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పురందర్‌కుమార్ తెలిపారు. వేడుకల్లో భాగంగా ఆలయాన్ని నదీ జలాలతో సంప్రోక్షణ చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. గద్వాల డీఎస్పీ సత్యనారాయణ, అలంపూర్ సీఐ రవిబాబు, ఎస్ఐ వెంకటస్వామి ఏర్పాట్లను పరిశీలించారు.

- అలంపూర్

అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

మహబూబ్‌నగర్, అక్టోబరు 1: బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి మహబూబ్‌నగర్ కోర్టు జీవిత ఖైదు విధించింది. వివరాల్లోకి వెళ్తే.. కర్నూల్‌కు చెందిన విజయానంద్ 2017లో మహబూబ్‌నగర్ మండలంలోని ఓ బాలికపై అత్యాచారం చేసిన కేసులో అతనిపై మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో, అత్యాచారం కేసు నమోదైంది. ఈ కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేయగా, విచారణ ప్రారంభించారు. మంగళవారం స్పెషల్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి సాక్షులను విచారించి, నేరస్థుడికి జీవతఖైదుతో పాటు రూ.20 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పీపీ పరందాములు, ఏపీపీ బాలస్వామి, అప్పటి సీఐ వై రామకృష్ణ, ఎస్‌ఐ గడ్డంకాశి, ప్రస్తుత సీఐ గాంధీనాయక్, ఎస్‌ఐ విజయ్‌కుమార్‌లను ఎస్పీ జానకి అభినందించారు.

60 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు

- ఆయుష్ డిస్పెన్సరీల పేరు మార్చిన కేంద్రం
- ఒక్కో కేంద్రానికి ఇద్దరు చొప్పున 120 మంది శిక్షకుల నియామకం
- త్వరలో కేంద్రాల ప్రారంభం



మహబూబ్‌నగర్‌లో సోమవారం యోగా చేయించి శిక్షకులను ఎంపిక చేస్తున్న రాష్ట్రస్థాయి అధికారులు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) అక్టోబరు 1: ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆయుష్ డిస్పెన్సరీలు ఇకపై ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలుగా మార్పు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు కొత్తగా 60 యోగా కేంద్రాలను మంజూరు చేసింది. అందుకు సంబంధించిన షెడ్డు నిర్మాణాలు కూడా పూర్తి కావడంతో యోగా శిక్షకులను నియమించేందుకు నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా 60 కేంద్రాలకు ఒక స్త్రీ, ఒక పురుషుడి చొప్పున మొత్తం 120 మంది యోగా శిక్షకులను ఇంటర్వ్యూల ద్వారా సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయుష్ విభాగంలో ఎంపిక చేసింది. వారికి ఈ నెల మొదటి వారంలో నియామక పత్రాలు అందించి, త్వరలోనే శిక్షణా కేంద్రాలను ప్రారంభించనున్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా..

ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలోనే ఆయుష్ డిస్పెన్సరీలు ఉన్నాయి. వాటిని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలుగా పేరు మార్చి, అందులోనే ఒక షెడ్డును నిర్మించారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వం ఒక్కో కేంద్రం నిర్మాణానికి రూ.ఆరు లక్షలు విడుదల చేసింది. నిర్మాణాలు కూడా పూర్తయ్యాయి. అందులో మహబూబ్‌నగర్ జిల్లాలో 30 సెంటర్లు ఉన్నాయి. గద్వాలలో 18, నారాయణపేటలో 16, నాగర్‌కర్నూల్‌లో 38, వనపర్తిలో 18 సెంటర్లు ఉన్నాయి.


ఒక్కో కేంద్రానికి ఇద్దరు శిక్షకులు..

మొత్తం 60 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ఒక్కో సెంటర్‌కు ఇద్దరు చొప్పున 120 మంది యోగా శిక్షకులను తీసుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు ఒక్కో సెంటర్‌లో ఒక ఆడ, ఒక మగ శిక్షకులను ఇంటర్వ్యూల ద్వారా నియమించారు. వీరిని కాంట్రాక్టు పద్ధతిలో తీసుకున్నారు. ప్రతీ నెల పురుష శిక్షకుడికి రూ.8,000, మహిళా శిక్షకులకు రూ.5,000 చొప్పున వేతనం ఇవ్వనున్నారు. వీరు పురుషులు, మహిళలకు విడివిడిగా రోజూ యోగా శిక్షణ ఇవ్వనున్నారు. యువతీ, యువకులు, వృద్ధులు, మధ్య వయస్సు ప్రత్యేకంగా గర్భిణులకు విడిగా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.

ఇంటర్వ్యూల ద్వారా శిక్షకుల నియామకాలు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 60 యోగా శిక్షణ కేంద్రాలకు 120 మంది శిక్షకులను ఇంటర్వ్యూల ద్వారా నియమించేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ మేరకు మొత్తం 140 దరఖాస్తులు వచ్చాయి. అందులో గుర్తింపు పొందిన యోగా శిక్షణ కేంద్రం నుంచి ధ్రువపత్రం పొందిన వారికి ప్రాధాన్యం ఇచ్చి, నియమించారు.

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
11.00,2.30,6.00,9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.15,2.45,6.30,10.00

SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
11.00,2.30,6.00,9.30

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
11.00,2.30,6.00,9.30

శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10,2.55,3.20,3.50,4.10,6.15

జిఎస్ఎమ్ - మదీనగూడ
8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00

నెక్లెస్ సత్య - కవాడిగూడ
8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30,11.00 హిందీ: 9.00,6.55,10.40

శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20

సినిమాస్ - బాలానగర్
8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20

సినిమాస్ - చందానగర్
8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20

సినీటౌన్ - మియాపూర్
8.20,10.00,11.50,3.20,4.20,

హిందీ వర్షన్

MASS JATHARA



వరంగల్ | నిజామాబాద్ | ఆదిలాబాద్ | మెదక్ | ఖమ్మం | మహబూబ్‌నగర్ | కరీంనగర్ | రంగారెడ్డి | నల్గొండ | రాయచూర్

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-)
11.15,2.30,6.15,9.30

వెంకటరమణపద్మావతి - కాచిగూడ (150- 100/- 50/-) 3.00pm

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15

శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-)
11.00,2.00,6.00,9.00

తారకరామ 70 - ఇసిఐఎల్ (150/- 75/-)
11.00,2.00,6.00,9.00

ఏషియన్ సినీప్లెక్స్ - శ్రీరంగాబాద్ (235/-175/-150/-50/-) 2.45pm

సప్తప్న - కాటెదాన్ 2.00,9.00

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-)
11.00,2.00,6.00,9.00

భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-)
11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-)
11.00,2.00,6.00,9.00

లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-)
11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
10.20,10.25 తమిళ్: 1.15,7.10

ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm

పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
9.50,1.20,3.30,7.10,10.50

పివిఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి
10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm

జిఎస్ఎమ్ - మదీనగూడ
10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm

నెక్లెస్ సత్య - కవాడిగూడ
10.40,11.15,3.00,6.45,10.30

అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
10.50,2.30,3.40,6.15,10.00

మంజీరామాల్ - కూకట్‌పల్లి
10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm

సినిమాస్ - బాలానగర్
10.10,12.30,7.30,11.00

సినిమాస్ - చందానగర్
10.00,12.30,7.30,11.00

సినీటౌన్ - మియాపూర్
9.50,1.10,7.30,11.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
9.50,1.10,7.30,11.00

వరంగల్ | నిజామాబాద్ | ఖమ్మం | కరీంనగర్ | మహబూబ్‌నగర్ | నల్గొండ | మెదక్ | రంగారెడ్డి | రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జిఎస్ఎమ్ - మదీనగూడ | సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | నెక్లెస్ సత్య - కవాడిగూడ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | ముక్తాప్లెక్స్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR బికాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | స్కైమాల్ - సనత్‌నగర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సంధ్యా - శాలిబండ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | షా షహెన్‌షా - చింతల్

BGM STUDIO RELEASE

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

ప్రారంభం కాని ధ్రువపత్రాల పరిశీలన

- మొదటి రోజు వచ్చి వెళ్లిన అభ్యర్థులు

- 1:3 జాబితా ఆలస్యం కావడంతో పరిశీలన చేపట్టలేదు : డీఈవో

మహబూబ్‌నగర్ విద్యావిభాగం అక్టోబరు 1: డీఎస్సీ -2024 ఎంపికైన 1:3 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం కావాల్సి ఉండగా.. రాష్ట్ర అధికారులు నుంచి 1:3 జాబితా సమయానిక రాకపోవడంతో అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కాలేదు. అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలన కోసం సమయానికి జాబితా రాకపోవండంతో చాలా మంది అభ్యర్థులు గంట తరబడి ఎదురు చూసి వెనుదిరిగారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరిశీలన కేంద్రంలో డీఈవో రవీందర్, సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డీఈవో కార్యాలయం సిబ్బందితో కమిటీలు ఏర్పాటు చేసి వారికి డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన తదితరత అంశాలపై మాట్లాడారు. అన్ని ఏర్పాట్లు చేశారు. ధ్రువపత్రాల పరిశీలనకు అభ్యర్థులు వచ్చినా.. జాబితా రాకపోవడంతో చాలా మంది అభ్యర్థులు వచ్చి వెళ్లిపోయారు. దీనిపై డీఈవో రవీందర్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. సెకండరీ గ్రేడ్ టీచర్లకు సంబంధించి 1:3 జాబితా సాయంత్రం ఆరుగంటల తర్వత వచ్చిందని, స్కూల్ అసిస్టెంట్ 1:3 జాబితా ఇప్పటి వరకు రాలేదని తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి సెకండరీ గ్రేడ్ టీచర్ల అభ్యర్థుల జాబితా ప్రకారం ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందన్నారు.

బీమారంగాన్ని ప్రైవేటుపరం నుంచి కాపాడారు

• మోడి తలకిందులు చేసినా జమిలి జరగవు

• సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీ పి.మధు



సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు పి.మధు

పాలమూరు, అక్టోబరు 1: దేశంలో ప్రభుత్వ రంగ సంస్థ ఎల్‌ఐసీని ప్రైవేటు పరం కాకుండా సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి అడ్డుకున్నారని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ పి.మధు తెలియజేశారు. నరేంద్ర మోడీ తలకిందులు చేసినా.. దేశంలో జమిలి ఎన్నికలు జరగవని మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళా భవన్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు అధ్యక్షతన ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పీడిత, తాడిత ప్రజలు దేశ విదేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలు సామాజికవేత్తలు ఏచూరి మృతికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విషయం గురుచేశారు. దేశ రాజకీయాల్లో ఆయన మరణం దేశ అభివృద్ధికి, వామపక్షపార్టీల ఎదుగుదలకు తీరని లోటన్నారు. జీవితకాలంలో ఆయన అందించిన సేవలే ప్రామాణికంగా ప్రజలు గుర్తుపెట్టుకుంటారన్నారు. రాహుల్ గాంధీ సైతం ఏచూరి ఆలోచన పట్టుదల పేదలపై ఆయన(సీతారం ఏచూరికి)కు చిత్తశుద్ధి ఉందని మాట్లాడటం గొప్పవిషయమన్నారు. రెండు సార్లు ఎంపీగా కొనసాగి, పార్లమెంటు లోపల, బయట ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావటానికి ఆయన విశేష కృషి చేశారన్నారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు వాగ్గేయకారుడు గొరెటి వెంకన్న, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బెక్కం జనార్దన్, కె.ఎస్ రవికుమార్, ఎన్.పి వెంకటేష్, మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, టి.సాగర్, సీపీఐ బి.బాలకిషన్, రాంచందర్, ఆర్.రాంరెడ్డి, కురుమూర్తి, కిల్లెగోపాల్ పాల్గొన్నారు.

చారకొండ యువకుడికి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు



దొడ్ల నరేష్‌రెడ్డి

చారకొండ, అక్టోబరు 1: నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో వ్యవసాయ కూలీలుగా పని చేసుకుంటూ.. నిరుపేద కుటుంబానికి చెందిన దొడ్ల కళమ్మ, దొడ్ల శేఖర్‌రెడ్డి దంపతులకు ఇద్దరు కుమారులు, చిన్న కుమారుడు దొడ్ల శివారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చదువుతున్నాడు. పెద్ద కుమారుడు దొడ్ల నరేష్‌రెడ్డి తల్లిదండ్రుల కష్టాలు తెలుసుకొని చిన్నప్పటి నుంచి పట్టుదలతో చదివి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. హైదరాబాద్‌లో టీవీఎస్ కంపెనీలో ఫీల్డ్ ఆఫీసర్‌గా ఒక సంవత్సరం పనిచేశాడు. జుమెటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ.. హైదరాబాద్‌లోనే రూం అద్దెకు తీసుకొని ఎలాంటి కోచింగ్‌లకు వెళ్లకుండా పట్టుదలతో చదువుకున్నాడు.

- 2024 మే నెలలో హెచ్‌డబ్ల్యూవో ఉద్యోగానికి పరీక్ష రాశాడు. 2024 సెప్టెంబరు 20 ఫలితాలు రావడంతో జోగుళాంబ జోన్‌లో 206 మార్కులతో రాష్ట్ర 44వ ర్యాంకు, జోన్ 5వ ర్యాంకు సాధించాడు. పోస్టింగ్ ఎక్కడ అనేది ఇంకా తేదీని ప్రకటించలేదు. 2024 జూలై 24న ఎస్జీటీ ఉద్యోగానికి పరీక్ష రాశాడు. సెప్టెంబరు 30న ఫలితాలు రావడంతో 74.2 మార్కులతో జిల్లా 14వ ర్యాంకు సాధించాడు. 2024 జూలై 30న ఎస్ఏ సోషల్ ఉద్యోగానికి పరీక్ష రాశాడు. సెప్టెంబరు 30 ఫలితాలు రావడంతో 79.6 మార్కులతో జిల్లా 5వ ర్యాంకు సాధించి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. మూడు ఉద్యోగాల్లో ఎస్ఏ సోషల్ ఉద్యోగంలో చేరనున్నట్లు నరేష్‌రెడ్డి తెలిపారు. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో తల్లిదండ్రులు, స్నేహితులు నరేష్‌రెడ్డిని అభినందించారు.

ఒకేసారి రెండు ఉద్యోగాలు



శ్వేత

జడ్చర్ల : మండలంలోని కొడ్గల్‌కి చెందిన శ్వేతా రామాంజనేయులు ఎస్.ఏ తెలుగులో జిల్లా మొదటి ర్యాంకు, లాంగ్వేజ్ పండిత్‌లో 78.53 మార్కులు సాధించి ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించింది. శ్వేతకు ఒకేసారి రెండు ఉద్యోగాలు రావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసి మిఠాయిలు తినిపించారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, అక్టోబరు1: షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని నుశిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తు ప్రక్రియ ఈ పాస్ వెబ్‌సైట్‌లో డెమో అథెంటికేషన్, బయోమెట్రిక్ అథెంటికేషన్, రిజిస్ట్రేషన్ అనే మూడు దశల్లో చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. పైమూడు దశల్లో విద్యార్థి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి తదుపరి ప్రక్రియ కోసం కళాశాల ప్రిన్సిపాల్‌కు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ ఈ విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులు స్కాలర్‌షిప్స్ పొందాలంటే వారి బ్యాంకు అకౌంట్‌కు ఖచ్చితంగా ఆధార్ అనుసంధానం కావాలన్నారు. లేకుంటే విద్యార్థులు తక్షణమే ఆ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ.2 లక్షల నుంచి 2.50 లక్షలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మిడ్జిల్, అక్టోబరు 1: మండలంలోని వెలుగొమ్ముల, మిడ్జిల్ గ్రామాల మధ్యన సోమవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం వచ్చింది. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న తమ సిబ్బంది సురేష్, షాకీర్ వాగు వద్దకు వెళ్లారు. ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు మంగళవారం తెలిపారు. మండలంలోని అక్రమ ఇసుక రవాణా చేపడితే ఎంతటివారినైన ఉపేక్షించేదిలేదని హెచ్చారించారు.

కాంట్రాక్ట్ ఉద్యోగి ఆత్మహత్య

తిమ్మాజిపేట, అక్టోబరు 1 : మండల మండల కేంద్రం తిమ్మాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆశన్న(40) మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు, భార్య రాధిక తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తన భర్తకు కిడ్నీ సమస్య ఉంది. ఇటీవల ఆసుపత్రుల చుట్టూ తిరిగినా నయం కాలేదని మానసిక ఆందోళనతో మంగళవారం ప్రస్తుతం నివాసం ఉంటున్న ఎదిరేపల్లిలోని ఇంట్లోనే ఉరివేసుకున్నాడు. చుట్టుపక్కల వారిని పిలిచి, జడ్చర్ల ఆసుపత్రికి తరలి ంచగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని చెప్పారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

ఉరి వేసుకొని వ్యక్తి బలవన్మరణం

కల్వకుర్తిటౌన్, అక్టోబరు 1 : కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన వాసు (50) మంగళవారం ఆర్‌అండ్‌బీ గెస్టుహౌస్ వద్ద చెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డ్రైవింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తూ.. ఉండేవాడని, చెట్టుకు ఉరేసుకుని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్ కంపౌండ్ లోపలికి దూకడంతో ఎవరూ గమనించ లేదని తెలిపారు. స్థానికులు గమనించి మృతి చెందిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. మృతునికి భార్య కుమార్తె ఉన్నారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

పెంట్లవెల్లి, అక్టోబరు1: చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన సంఘటన పెంట్లవెల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తల్లి జంగిడి లక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెంట్లవెల్లి మండల కేంద్రానికి చెందిన జంగిడి అంజనేయులు(35) చేపలు పట్టేందుకు సోమవారం మధ్యాహ్నం చౌట చెరువుకు వెళ్లాడు. ప్రమాదశాత్తు కాలు జారీ చెరువులో పడిపోయాడు. కాలుకు వల చుట్టుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం మధ్యాహ్నం చౌట చెరువులో ప్రధాన రహదారి పక్కలో శవమై కనిపించాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. మృతదేహాన్ని బయటికి తీశారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

నేటితో జల ప్రళయానికి 15 ఏళ్లు

జల దిగ్బంధంలో గ్రామాలు

అయిజ, అక్టోబరు 1: నేటితో నడిగడ్డ జల ప్రళయానికి 15 ఏళ్లు పూర్తయ్యాయి. అర్ధరాత్రి వచ్చిన వరద ముంపుతో జన జీవనం స్తంభించిపోయింది. అర్ధరాత్రి హాహాకారాలు తప్ప చేసేదిఏమిలేకుండా పోయింది. గ్రామాలకు గ్రామాలు జలదిగ్బంధంలో ఉండిపోయాయి. వంతెనలు కూలిపోయాయి. పంట పొలాలు పాడైపోయాయి ఇప్పటికీ గ్రామాలకు గ్రామాలు కోలు కోలేకపోతున్నాయి. వరద తాకిడితో సర్వం కోల్పోయి గ్రామాలకు గ్రామాలు రోడ్డున పడ్డాయి. పరదచాటు గుడారాల్లో తలదాచుకోవాల్సి వచ్చింది. ఆ చీకటి రోజులకు నేటితో 15 ఏళ్లు..

నిద్రలో ఉండగా..

2 అక్టోబరు 2009 సంవత్సరంలో తుంగభద్రానదికి భారీ వరద వచ్చింది. తుంగభద్రానది పైభాగంలో కర్ణాటక ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురిశాయి. అదే సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అక్టోబర్ 1న రాత్రి 11 సమయంలో వరద తాకిడి మొదలయ్యింది.



కుట్కనూర్ వరద బాధితులను ఒడ్డుకు చేర్చుతున్న హెలికాప్టరు(ఫైల్)

అందరూ నిద్ర మత్తులో ఉన్నారు. ఎప్పటిలాగానే వర్షం కదా అనుకున్నారు. అర్ధరాత్రి ఇళ్లలోకి వర్షం నీరు రావటాన్ని గ్రామీణ ప్రజలు గమనించారు. ఇరుగు, పొరుగువారు ఇది గ్రహించి తుంగభద్రా నదికి వర ద వస్తుందని, ఆ నీటి కారణంగానే ఇళ్లలోకి వరద నీరు చేరుతోందని గ్రహించి ఎత్తు మిట్టల మీద ఉన్న ఇళ్ల మిద్దెలు ఎక్కి కూర్చున్నారు. ప్రాణ భయంతో ఒకరికి ఒకరు హత్తుకుని భయంతో అలాగే ఉండిపోయారు. గ్రామాలకు గ్రామాలు జల దిగ్బంధంలో ఉండిపోయారు.

నేటి అలంపూర్ నియోజకవర్గం అతలాకుతలం..

తుంగభద్రనది పరివాహక గ్రామాలైన అప్పటి గద్వాల నియోజకవర్గంలోని అయిజ మండలంలోని కుట్కనూర్, రాజాపూర్, పులికల్, వేణిసోమ్‌పూర్, కేవవరం గ్రామాల ప్రజలు వరద తాకిడికి గురయ్యారు. రాజోళి మండలంలోని గ్రామాలు, వడ్డేపల్లి, మానవపాడుతో పాటు అలంపూర్ మండలం అతలాకుతలం అయ్యింది. రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల మధ్యన ఉన్న నాగల్‌దిన్నె, నందవరం దగ్గర తుంగభద్రానదిపై వంతెనలు, ఇళ్లు అమాంతం నీటి



గుడారాలలో కుట్కనూర్ వరద బాధితులు(ఫైల్)



నేటికి అలానే ఉన్న తుంగభద్ర నదిలో నాగల్‌దిన్నె వంతెన శిథిలాలు

తాకిడికి నేల కూలాయి. పంట పొలాలు దెబ్బతిన్నాయి. ఇసుక మేటలు, బురద కుంటలు ఏర్పడ్డాయి. పంటలు పాడవటమే కాకుండా సాగుకు ఎందుకు పనికిరాకుండా పోయాయి. రాజోళి గ్రామం, అయిజ మండలంలోని వేణిసోమ్‌పూర్, కుట్కనూర్ గ్రామ ప్రజలు, అలంపూర్ ప్రజలు జలదిగ్బంధంలో ఉండిపోయారు. ఆలయాలను సైతం వరద నీరు చుట్టుముట్టింది. ఇందులో ఆస్థి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. అధికారుల, ప్రజా ప్రతినిధులు జలదిగ్బంధంలో చిక్కుకున్న వారిని ఒడ్డుకు చేర్చారు. వరద ముంపు గ్రామ ప్రజలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. అక్టోబరు 2 అంటేనే అలంపూర్ నియోజకవర్గ ప్రజలు ఉలిక్కిపడుతున్నారు.

నాన్న భుజాలపై నదీ నీటిని చూస్తూ..



మా నాన్న నన్ను నిద్రలేపి పక్కనే ఉన్న ఇంటి మి ద్దెపైకి తీసుకెళ్లారు. అప్ప టికీ అర్థం కాలేదు. తీరా కళ్లు తెరచి చూసే సరికి అర్థ మైంది. నదికి వరద వచ్చి జలదిగ్బం ధంలో ఉండి పోయామని తెలిసింది. రాత్రంతా అక్కడే ఉండి పోయాం. ఉదయం బోట్ల ద్వారా మేము ఒడ్డుకు చేరాం.

- బందెనవాజ్

సూర్యలత స్పిన్నింగ్ మిల్లు గుర్తింపు సంఘం ఎన్నికల్లో.. బీఆర్ఎస్‌వీ అభ్యర్థి సూర్యప్రకాశ్‌రావు విజయం

కల్వకుర్తి, అక్టోబరు 1: కల్వకుర్తి, మార్చాల సమీపంలోని సూర్యలత స్పిన్నింగ్ మిల్లు కార్మికసంఘం గుర్తింపు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కేవీ అభ్యర్థి సూర్యప్రకాశ్‌రావు ఘన విజయం సాధించారు. కాటన్ మిల్లు గుర్తింపు సంఘానికి జరిగిన ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ నుండి అభ్యర్థి బ్యాంగి ఆనంద్‌కుమార్, బీఆర్ఎస్‌కేవీ నుండి సూర్యప్రకాశ్‌రావులు బరిలో నిలిచారు. మంగళవారం జరిగిన పోలింగ్‌లో కాటన్ మిల్లులోని 450 మంది ఓటర్లకుగాను 438మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 3గంటల నుండి 4గంటల వరకు ఓట్ల లెక్కింపు కొనసాగింది. ఐఎన్‌టీయూసీ అభ్యర్థి బ్యాంగి ఆనంద్‌కుమార్‌పై బీఆర్ఎస్‌కేవీ అభ్యర్థి సూర్యప్రకాశ్ 68ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బ్యాంగి ఆనంద్ కుమార్‌కు 183, సూర్యప్రకాశ్‌రావుకు 251, నాలుగు చెల్లని ఓట్లు పడ్డాయి.

కాంగ్రెస్ పతనం ప్రారంభం

సూర్యలత స్పిన్నింగ్ మిల్లు ఎన్నికల్లో ఓటమితో కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ అన్నారు. సీఎం సొంత ప్రాంతంలోనే ఆ పార్టీ ఓటమి చవి చూసిందన్నారు. ఎన్నికల్లో అమలుకు నోచుకోని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమలులో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఎన్నికల్లో



సూర్యప్రకాశ్‌రావును అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

విజయం సాధించిన సూర్యప్రకాశ్‌రావు పని చేస్తారని జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మునిసిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, వైస్ చైర్మన్ షాహేద్, నాయకులు కొండూరు గోవర్ధన్, ఎముక జంగయ్య, పలువురు బీఆర్ఎస్ నాయకులు, సూర్యలత స్పిన్నింగ్ కార్మికులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొ న్నారు. అనంతరం కాటన్ మిల్లు నుండి కల్వకుర్తికి చేరుకుని పట్టణంలోని పురవీధుల వెంట భారీ ర్యాలీ నిర్వహించారు.

పూడ్చిన శవం వెలికితీత

తహసీల్దార్ సమక్షంలో పోస్టుమార్టం

గద్వాల, అక్టోబరు 1: మండల పరిధిలోని గుర్రంగడ్డలో మంగళవారం పూడ్చిన శవానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఇందుకు సంబంధించి గ్రామస్థులు, తహసీల్దార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జగన్నాథం రెడ్డి హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. గత నెల 27న కిందపడటంతో గాయాలు అయ్యాయని ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. 28న స్వగ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఆ తర్వాత గాయాలపై కూతురు సౌమిక, కుమారుడు కౌశిక్‌రెడ్డి, భార్య హరిప్రియకు అనుమానం వచ్చి హైదరాబాద్‌లోని మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మీర్‌పేట పోలీసులు గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్ సమక్షంలో డాక్టర్ ఝాన్సీ బృందం పూడ్చిన శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించారు.

బావిలోపడి మహిళ మృతి

వెల్దండ, అక్టోబరు 1: మండల పరిధిలోని చెర్కూర్ గ్రామానికి చెందిన కేశమోని లక్ష్మమ్మ (55)కు చెందిన పశువులు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. ఈ క్రమంలో ఆవులను కోల్పోయిన బాధలో లక్ష్మమ్మ ఈనెల 29న ఇంటి నుండి వెళ్లిపోయింది. దీంతో ఆమె భర్త కృష్ణయ్య ఎంతవెతికినా లక్ష్మమ్మ ఆచూకీ లభించకపోవడంతో సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. కాగా మంగళవారం ఉదయం గ్రామసమీపంలోని ఓ వ్యవసాయ బావిలో లక్ష్మమ్మ శవమై కనిపించింది. గ్రామస్థుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా లక్ష్మమ్మ పశువులను వెతికే క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి ఉండవచ్చునని గ్రామస్థులు భావిస్తున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

జడ్చర్ల, అక్టోబరు 1 : జడ్చర్ల మున్సిపాలిటీలోని రంగారావుతోటలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన పెండ్యాల విష్ణుచారి 18 సంవత్సరాలుగా జడ్చర్లలోని రంగారావుతోటలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. సోమవారం ఉదయం ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి యాదగిరిగుట్టకు వెళ్లి తిరిగి మంగళవారం వచ్చి చూసేసరికి తాళం విరగ్గొట్టి ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించాడు. వృత్తిరీత్యా అవుసలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న విష్ణుచారి ఇంట్లో దాచిన సుమారు 40తులాల వెండి వస్తువులు, అలాగే ఇంట్లోని 32ఈంచుల ఎల్‌ఈడీ టీవీ చోరీకి గురయ్యిందంటూ జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. విష్ణుచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు.

రైస్ మిల్లుపై విజిలెన్స్ దాడులు

ఎర్రవల్లి, అక్టోబరు1: ఎర్రవల్లి మండల పరిధిలోని మంగళవారం జింకల్‌పల్లి గ్రామ శివారులో పద్మావతి శ్రీనివాస్ రైస్ మిల్లులో, విజిలెన్స్, పోలీసులు దాడులు నిర్వహించారు. ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ కథనం ప్రకారం.. రైస్ మిల్లులోని 108 సంచుల పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉందని సమాచారం తెలుసుకుని ఆకస్మిక దాడులు చేశారు. తనిఖీ చేసి విచారణ చేపట్టగా.. సుమారు 50 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. సివిల్ సప్లయ్ మహర్షి ఫిర్యాదు మేరకు రైస్ మిల్లు యజమని చల్లా ప్రకాష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలియజేశారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



గద్వాలలో విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, పీడీలు

గద్వాల అర్బన్, అక్టో బరు 1 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులను రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు, జోనల్‌స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్లు హైమావతి, బీసన్న తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఏర్పాటు కార్యక్రమంలో పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ఇమ్మానుయేల్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఫుట్‌బాల్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా సమష్టిగా రాణించి జట్టు విజయానికి దోహదపడాలన్నారు. అనంతరం ఫిజికల్ డైరెక్టర్ బీసన్న మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో జోనల్‌స్థాయిలో నిర్వహించిన అండర్-14, 17 విభాగాల్లో ఫుట్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన నందిని ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారని చెప్పారు. అదే విధంగా అండర్-14 ఫుట్‌బాల్ బాలికల విభాగంలో లక్ష్మి, తేజశ్రీ, హరిణి, రేణుక, అమృత, బాలుర విభాగంలో గణేష్, వీరేష్, ధర్మతేజలు రాష్ట్ర స్థాయి ఎంకయ్యారన్నారు. కబడ్డీ అండర్-17 బాలికల విభాగ ంలో నందిని, జ్యోతి జోనల్‌స్థాయికి ఎంపిక కగా, అండర్-14 బాలుర విభాగంలో విశ్వనాథ్, అరుణ్, వాలీబాల్ అండర్-17 నుంచి ఈర్మియా ఎంపికయ్యారన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు వస్పుల విద్యార్థులు

మిడ్జిల్ : మండలంలోని వస్పుల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు స్వప్ని, చరణ్‌కుమార్‌లు రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు జీహెచ్‌ఎం వెంకటయ్య, పిజికల్ డైరెక్టర్ శంకర్‌నాయక్‌లు మంగళవారం తెలి



మిడ్జిల్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పారు. ఇటీవల స్కూల్‌గేమ్‌ఫెడరేషన్ పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఈ నెల 3వ తేదీ నుం చి 5వ తేదీ వరకు నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి విద్యార్థులు ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

జాతీయ స్థాయికి పాతపాలెం విద్యార్థులు

కేటీదొడ్డి : జాతీయ స్థాయి క్రీడా పోటీలకు మండలంలోని పాతపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మోహన్‌మురళి మాట్లాడారు. గత నెల 18న కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పదో తరగతి విద్యార్థులు తరుణ్, రాఘవేంద్రలు, గద్వాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1 వరకు బీహార్‌లోని బుద్ధగయాలో జరిగే జాతీయస్థాయి 43 సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఈ క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించి జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. క్రీడా శిక్షకుడు విజయ్‌శర్మ, ప్రధానోపాధ్యాయుడు చంద్రసేనారెడ్డి తదితరులు విద్యార్థులను అభినందించారు.

కరాటే పోటీల్లో సత్తా చాటాలి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా: జోగుళాంబ గద్వాల జిల్లాలో ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ కుమార్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో ఎంపికైన బాల బాలికలను ఆయన మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా మైదానంలో కలిసి అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతి, సుజాత, పీడీ విజయ్ కుమార్, తైక్వాండో మాస్టర్స్ వెంకటేష్, యుగంధర్, పాల్గొన్నారు.



కేటీదొడ్డిలో జాతీయస్థాయి విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థులతో డీవైఎస్‌వో సుధీర్ కుమార్ రెడ్డి

మహిళపై అత్యాచారం: కేసు నమోదు

నవాబ్‌పేట, అక్టోబరు 1: మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ వివాహితపై గతనెల 23న అదే గ్రామానికి చెందిన షైబు బలవంతంగా అత్యాచారం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రం తెలిపారు. ఆమె భర్త బతుకుదెరువుకు హైదరాబాద్‌కు వెళ్లగా.. పెద్దకొడుకు పని నిమిత్తం కోస్గి పట్టణానికి, చిన్న కొడుకు తీర్థయాత్రలకు వెళ్లాడు. ఈ సమయంలో ఇంటి తలుపులు తెరిచి ఇంట్లో ఉండగా.. రాత్రి 10.30 నిమిషాల ప్రాంతంలో షైబు ఇంట్లోకి చొరబడి అత్యాచారం చేశాడు. మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

డ్రోన్ల వైపు రైతన్న చూపు

- సాగు చేసిన పంటలకు మందుల పిచికారి

- ట్రాక్టర్ స్ప్రేయర్లలో సైతం నూతన విధానాలు అవలంభిస్తున్న అన్నదాతలు

- శ్రమతో పాటు ఖర్చు తగ్గుదల

తాడూరు, అక్టోబరు 1: ప్రస్తుత ఆధునిక యుగంలో వ్యవసాయం చేసే అన్నదాతలు అధునాతన పద్ధతులను అందిపుచ్చుకుని తక్కువ పెట్టు బడితో ఎక్కువ దిగుబడి సాధించాలని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ- వినూత్న పద్ధతులతో వ్యవసాయాన్ని సాగు చేస్తున్నారు. ఈ క్రమంలోనే గతంలో రైతులు సాగు చేసిన వరి, పత్తి, మొక్కజొన్న, కంది, వేరుశనగ వంటి పంటలన్నింటికీ హ్యాండ్‌పంపు, పవర్ స్ప్రేయర్, తైవాన్ స్ప్రేయర్, ట్రాక్టర్ స్ప్రేయర్లతో మందులను పిచికారి చేస్తుండేవారు. వీటితో మందుల పిచికారి చేస్తున్న క్రమంలో ఖర్చు అధికమవడం, శ్రమ ఎక్కువ అవుతుందని భావించిన అన్నదాతలు ప్రస్తుతం అందరి చూపు డ్రోన్ స్ప్రేయర్లపై పడింది. ప్రస్తుతం రైతులు పండి స్తున్న అన్ని పంటలకు డ్రోన్ స్ప్రేయ ర్లతోనే మందులు పిచికారి చేస్తూ.. పెట్టుబడి ఆదా చేసుకుంటున్నారు. ఎకరాకు ఇతర స్ప్రేయ ర్లతో మందు పిచికారి చేస్తే.. అయ్యే ఖర్చులో డ్రోన్ స్ప్రేయర్ పిచికారి చేయడంతో 50శాతం ఖర్చు ఆదా అవుతుందని రైతులు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తున్న రైతులు డ్రోన్‌స్ప్రేయర్ల వైపే ఎక్కువ శాతం మొగ్గు చూపుతున్నారు.



యాదిరెడ్డిపల్లి వద్ద డ్రోన్ స్ప్రేయర్‌తో మందు పిచికారి చేస్తున్న రైతు

ఖర్చు తగ్గింది..



ఇతర స్ప్రేయర్ల ద్వారా మం దులు పిచికారి చేస్తే.. రూ.పది వేలు అయ్యే ఖర్చులో డ్రోన్‌తో పిచికారి చేస్తే.. అందులో 50 శాతం తగ్గి రూ.5 వేలలో పూర్తవుతుంది. దీంతోపాటు శ్రమ కూడా తక్కువగా ఉంటుంది. అందులో భాగం గానే అందరం డ్రోన్ సాయంతో పిచికారి చేస్తున్నాం.

- తిరుపతయ్య, సిర్సవాడ

మందులు ఆదా అవుతున్నాయి..



ఇతర స్ప్రేయర్లతో మందులు పిచికారి చే సిన దానికి డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేసిన దానికి మందులు ఎక్కువ మొత్తంలో ఆదా అవుతాయి. దీనికి తోడు పంట ఎదుగు దలలో క్రిమి కీటకాలను నశింపజేయడంలో డ్రోన్ స్ప్రేయర్ అద్భుతంగా పని చేస్తుంది. రైతులు ప్రస్తుతం సమాజంలో ఉన్న అధునాతన పద్ధతుల వైపు చూడడం శుభ సూచకం.

- పరశురాములుగౌడ్, పాపగల్

ప్రతీ కుటుంబానికి డిజిటల్ కార్డు

» కలెక్టర్ బదావత్ సంతోష్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ కుటుంబానికి డిజిటల్ కార్డు అందజేయనున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలతో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డులు, ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, డబుల్ బెడ్‌రూం, ధాన్యం తదితర అంశాలపై కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుంచి కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలిసి సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టే కుటుంబ డిజిటల్ కార్డుల గుర్తింపు కార్డులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతీ ఇంటికి వెళ్లి కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి నమోదు చేయాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి జిల్లా, మండల, మునిసిపల్ స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వివరించాలని ఆ దిశగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీపీవో రామ్మోహన్‌రావు, నాలుగు నియోజకవర్గాల ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీయాలి

» స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయం

తాడూరు, అక్టోబరు 1 : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసుకురావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయం అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారం జరిగిన ఫ్రం వేస్ట్ మెటీరియల్ రీ యూసెస్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పనికి రాని సింగిల్ యూస్ ప్లాస్టిక్ చేత ఉపయోగకరమైన పరికరాలు తయారు చేయడం అనేది పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసుకురావడానికి తోడ్పడుతుందన్నారు. విద్యార్థులను ఈ విధంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం హ్యాండ్ వాష్‌పై విద్యార్థులు చేసిన నాటక ప్రదర్శన ఆహుతులను ఆలోచింపజేసింది. ఆ తర్వాత స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో వ్యాసరచన, ఉపన్యాస, పెయింటింగ్‌లో రాణించిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో బ్రహ్మచారి, జీసీడీవో శోభారాణి, ఎంపీడీవో జ్యోతిపరోషియా, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఉషన్న, ఎస్‌వో విజయ, పంచాయతీ కార్యదర్శి పవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ సాధించిన మధును సత్కరించిన ఎంపీ

అమ్రాబాద్, అక్టోబరు 1 : గణితశాస్త్రం విభాగంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా సాధించిన డాక్టర్ మోటమారి మధును మంగళవారం రాత్రి నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి సత్కరించారు. భవిష్యత్‌లో పేద విద్యార్థులకు విద్యాపరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని మల్లురవి మధుకు సూచించారు.

రక్తదానానికి ముందుకు రావాలి

» జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రచ్చరఘు

కందనూలు, అక్టోబరు 1 : రక్తదానం దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రచ్చరఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, యువజన సంఘాలు, రక్తదాతలు స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ రమేష్‌రెడ్డి, జిల్లా యూత్ కన్వీనర్ కుమార్, ఆర్‌ఎంవోలు డాక్టర్ దశరథ్, డాక్టర్ రోహిత్ తదితరులున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి : ఎంపీడీవో

ఊర్కొండ, అక్టోబరు 1 : మండల పరిధిలోని గ్రామాల నుంచి వచ్చిన 325 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో కృష్ణయ్య పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశమై పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ 2025-26 సంవత్సరానికి వార్షిక ప్రణాళిక తయారు చేసేందుకు పనుల గుర్తింపు, ప్రక్రియను ప్రారంభించేందుకు పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో చేపట్టిన పనులను సమావేశంలో వివరించేందుకు మరొక గ్రామసభ నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో ఎంపీవో లక్ష్మణ్‌నాయక్, ఏపీవో నరసింహ పాల్గొన్నారు.

ఉపాధి హామీ వార్షిక బడ్జెట్ రూపకల్పనపై సమావేశం

అమ్రాబాద్ అక్టోబరు 1 : పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో వెంకటయ్య ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాల్సిన విషయంపై బడ్జెట్ ప్లానింగ్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో రఘు, ఈసీ రేణయ్య, టెక్నికల్ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వే చేయలేమని ఏఈవోల నిరసన

తిమ్మాజిపేట, అక్టోబరు 1 : డిజిటల్ క్రాప్ సర్వే చేయలేమని తిమ్మాజిపేట వ్యవసాయ విస్తరణాధికారులు నిరసన వ్యక్తం చేశారు. తిమ్మాజిపేట రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌కు మండలానికి చెందిన ఏడుగురు ఏవోలు హాజరై తాము డిజిటల్ క్రాప్ సర్వేను చేయలేమంటూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో సర్వే నెంబరు వారీగా రైతు వేసిన పంటను ఫొటో తీయాలని, ప్రతీ సర్వే నెంబరుకు వెళ్లడం అసాధ్యమని.. సహాయకులుగా కొంతమందిని క్లస్టర్‌కు నియమించాలని లేదా పక్క రాష్ట్రాల్లో చేసే విధంగా ఏదైనా ప్రైవేట్ సంస్థకు అప్పగించాలని ఈ సందర్భంగా ఏఈవోలు కోరారు. సమావేశంలో ఏఈవోలు సాయిరాం, శివకుమార్, శివసాగర్, అబ్దుల్లానవాజ్, విజయ్‌కుమార్, నాజ్‌నీన్, సాయిత, హేమ పాల్గొన్నారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరందించాలి

కల్వకుర్తి, అక్టోబరు 1 : ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసేందుకు కృషి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీధర్‌రావు కోరారు. కల్వకుర్తిలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నాణ్యత పరీక్షల్లో క్లోరినేషన్, చేతిపంపుల వాడకం, మరమ్మతులు, పైపులైన్ల నిర్వహణ, మోటారు ప్యానెల్ బోర్డుల మరమ్మతులపై గ్రామ మంచినీటి సహాయకులకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రాములు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంట్రా ఈఈ సంధ్యారాణి, గ్రిడ్ డీఈ మణిపాల్, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఏఈలు ఆకాశ్, సంతోష్, మైక్రో బయాలజిస్టు నాగలక్ష్మీ, సిబ్బంది ఉన్నారు.

మామిడి తోటల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

» కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త ఆదిశంకర్

కోడేరు, అక్టోబరు 1 : మామిడి తోటల పెంపకం, రైతులకు నెలవారీగా చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త ఆదిశంకర్ మంగళవారం అవగాహన శిక్షణను ప్రారంభించారు. నర్సాయిపల్లి గ్రామ రైతు వేదిక ఆవరణలో మామిడి తోటలపై పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఉమ్మడి జిల్లాలో 57వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వం 53 ఉద్యాన క్లస్టర్లను గుర్తించగా పైలట్ బేసిస్‌లో ఉమ్మడి జిల్లాను ఎంపిక చేసుకుని ఈ కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. కొల్లాపూర్ డివిజన్ ఉద్యాన అధికారి ఎం.లక్ష్మణ్, ఏఈవోలు పృథ్వీరాజ్, నవ్యభారతి, సువర్ణ, సురేష్, ఏరియా మేనేజర్ రాకేష్, చంద్రశేఖర్, అజయ్, రైతులు పాల్గొన్నారు.

క్రీడలతో దేహదారుఢ్యం

వంగూరు, అక్టోబరు 1 : దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని ఎస్సై మహేందర్ అన్నారు. మండలంలోని రంగాపూర్‌లో సుభాష్‌చంద్రబోస్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ మ్యాచ్ క్రికెట్ పోటీలను ఎస్సై మహేందర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక వికాసంతో పాటు యువతలో స్నేహభావం పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ క్యామ మల్లయ్య, నాయకులు మంద రాజేందర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తా

» ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

వెల్దండ, అక్టోబరు 1 : విద్యాభివృద్ధికి తనవంతు తోడ్పాటునందిస్తానని, విద్యలేనిదే ప్రపంచ మనుగడ అసాధ్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను రాఘవేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్ల మరమ్మతులకు సహకరించిన రాఘవేందర్‌రెడ్డిని ఉపాధ్యాయులు సన్మానించారు. అనంతరం రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక ప్రపంచంవైపు అడుగులు వేయాలని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని సూచించారు. పాఠశాలలో ల్యాబ్ నిర్వహణకు అవసరమైన ల్యాప్‌టాప్‌లు తనవంతుగా అందిస్తానని, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

» పాఠశాలల్లో ఆడి పాడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు



జిల్లా కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలో ప్రిన్సిపాల్ డాక్టర్ శర్వాణి, అధ్యాపకులు, విద్యార్థులు

నాగర్‌కర్నూల్ టౌన్/ఉప్పునుంతల/పెద్దకొత్తపల్లి/కల్వకుర్తి టౌన్/ఊర్కొండ/వెల్దండ/అమ్రాబాద్/కొల్లాపూర్, అక్టోబరు 1 : పాఠశాలలకు బుధవారం నుంచి దసరా సెలవుల నేపథ్యంలో మంగళవారం జిల్లా కేంద్రంతో పాటు, పరిధిలోని వివిధ మండలాల్లోని పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ పీజీ, డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మను కళాశాల ఆవరణలో ఉంచి ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను కళాశాల ఆవరణలోని నీటి కొలనులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు వనిత, ఉమాదేవి, శైలజ, శాబేగం తదితరులున్నారు. ఆదేవిధంగా లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు డీఈవో గోవిందరాజులు హాజరై సంబురాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా, ఉప్పునుంతలలోని జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మను తయారుచేసి ఆడి, పాడి సందడి చేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు. పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాముల ఉన్నత పాఠశాలతో పాటు, పెద్దకొత్తపల్లిలోని లిటిల్ బడ్స్ స్కూల్, చెన్నపురావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలు తయారుచేసి ఆడిపాడారు. విండో వైస్ చైర్మన్ మెరుగురాజు, ఎస్‌ఎంసీ చైర్మన్ వరలక్ష్మీ, హెచ్‌ఎం జియాఉద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శర్వాణి ఆధ్వర్యంలో విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, ప్రత్యేక పూజల అనంతరం భక్తిపాటలతో విద్యార్థులు, అధ్యాపకులు బతుకమ్మలు ఆడారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, మహిళా సాధికారిత కోఆర్డినేటర్ భాయ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఊర్కొండలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ రకాల పూలతో బతుకమ్మను తయారుచేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఎం ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెల్దండలోని ప్రాథమిక పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, కొత్త ఐకాన్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మలను పేర్చి ఆటలు ఆడారు. హెచ్‌ఎంలు పావని, శ్రీకాంత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అమ్రాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల(ట్రస్మా) యాజమాన్యాల ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం నుంచి విద్యార్థులు పట్టణంలో బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో బొడ్డెమ్మలు, కోలాటాలతో బతుకమ్మ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో నాగరాజు, కొల్లాపూర్ ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కారంచేడు రామానుజం, జనరల్ సెక్రటరీ నయీమ్, ట్రెజరర్ శివకుమార్, కోశాధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో బతుకమ్మ ఆడుతున్న లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు



కొల్లాపూర్‌లో ప్రైవేట్ పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ ర్యాలీలో పాల్గొన్న ఆర్డీఓ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

» నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



పెద్దముద్దునూర్ గ్రామంలో మిల్క్ పార్లర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

కందనూలు, అక్టోబరు 1 : మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే అన్ని రంగాల్లో రాణించవచ్చునని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దముద్దునూర్ గ్రామంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి శ్రీరామ్ మిల్క్ పార్లర్‌ను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ఆదుకునేందుకు అనేక రుణాలను మంజూరు చేస్తోందని తెలిపారు. డ్వాక్రా రుణాలతో పాటు వివిధ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని గ్రామంలో పది మందికి ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికంగా కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రమణరావు, మాజీ సర్పంచ్ స్వామి, శ్రీకాంత్‌రావు, భగవంత్, శ్రీను తదితరులున్నారు.

రుణాలను వినియోగించుకోవాలి

తెలకపల్లి : మహిళలు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని డీఆర్‌డీవో చిన్నఓబులేష్ పేర్కొన్నారు. మండలంలోని వట్టిపల్లి గ్రామంలో జ్యోతి మహిళా సంఘంలోని సభ్యురాలు నీలం లలిత భర్త వెంకటేష్‌యాదవ్‌కు గ్రామీణ అభివృద్ధి సంస్థ శ్రీనిధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా శివారయ రిషి కోడి పిల్లల పెంపకాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మహిళా వ్యాపారంలో రాణించేందుకు మెళకువలను పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఆడిషనల్ డీఆర్‌డీవో లక్ష్మీనారాయణ, ఆర్‌ఎం శ్రీనిధి మహేంద్రకుమార్, డీపీఎంలు వెంకటేశ్, ఫైనాన్స్ అరుణాదేవి, బ్యాంక్ లింకేజీ బీనిరంజన్, ఏపీఎం సుక్కునయ్య, సీసీ వీవోఏ వెంకటమ్మ, గ్రామ సంఘం అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి మంజుల, కోశాధికారి సంధ్య, భామిని తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు మనోధైర్యంతో జీవించాలి



పెద్దకొత్తపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో వృద్ధులను సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పెద్దకొత్తపల్లి, అక్టోబరు 1 : వృద్ధులు మనోధైర్యంతో జీవించాలని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పెద్దకార్పాముల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల తాతలు, నాయనమ్మ, అమ్మమ్మలను టీచర్లు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు చక్కటి ఆరోగ్యంతో సుదీర్ఘకాలం జీవించి రాబోయే తరాలకు వారి అనుభవాలతో కూడిన సూచనలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు డి.నిర్మల, మంజుల, అలివేల, భాగ్యమ్మ, ఏఎన్‌ఎంలు పార్వతమ్మ, రేణుక, ఆశలు బాలమణి, సమన్న, సరిత, అరుణ తదితరులున్నారు.

విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమంలో...

కొల్లాపూర్ : పట్టణంలోని విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు డీడబ్ల్యూవో రాజేశ్వరి, ఆర్డీవో నాగరాజు, సీడీపీవో వెంకటరమణలు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉన్న వారు కోరిన మేరకు సహాయ సహకారాలందిస్తామని పేర్కొన్నారు. కాగా, వృద్ధాశ్రమానికి ప్రభుత్వపరంగా భూమి కేటాయించాలని సొసైటీ సభ్యులు ఆర్డీవోను కోరారు. వృద్ధాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షుడు బాపనపల్లి కృష్ణమోహన్, కోశాధికారి చిట్టిబాబు, సూపరింటెండెంట్ ఎలమంద శివశంకర్, సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని బుడగ జంగాల కాలనీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో డీడబ్ల్యూవో రాజేశ్వరి, సీడీపీవో వెంకటరమణ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు శోభ, భాగ్యమ్మలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

కల్వకుర్తి వృద్ధాశ్రమంలో...

కల్వకుర్తి : పట్టణంలోని ప్రభుత్వ వృద్ధాశ్రమం(డీడబ్ల్యూవో పీబీఎస్ కోమేనేజ్‌మెంట్)లో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేసి వృద్ధులకు వృద్ధాశ్రమ నిర్వాహకుడు, పీబీఎస్ అధ్యక్షుడు పి.వెంకటయ్య పండ్లు పంపిణీ చేశారు. హోం కోఆర్డినేటర్ బి.పద్మమ్మ, అసిస్టెంట్ పరమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

పెంటోని చెరువులో సభ్యత్వం కల్పించాలి

» గుడ్లనర్వ మత్స్యకార సొసైటీ సభ్యుల వినతి



పెంటోని చెరువు కట్టపై గుడ్లనర్వ, పాలెం గ్రామాల మత్స్యకారులు అభిప్రాయాలు వింటున్న ఫిషరీస్ శాఖ అధికారులు

బిజినేపల్లి, అక్టోబరు 1 : పెంటోని చెరువులో మత్స్యకారులుగా సభ్యత్వం కల్పించాలని గుడ్లనర్వ గ్రామానికి చెందిన ముత్తరాశి కులస్తులు జిల్లా ఫిషరీస్ అధికారులను, పాలెం మత్స్యకార సహకార సంఘం సభ్యులను విజ్ఞప్తి చేశారు. మండలంలోని పెంటోని చెరువు కట్టపై మంగళవారం జిల్లా ఫిషరీస్ అధికారులు పాలెం మత్స్యకార సహకార సంఘం సభ్యులు, గుడ్లనర్వ గ్రామానికి చెందిన మత్స్యకార కుటుంబీకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గుడ్లనర్వ గ్రామానికి చెందిన మత్స్యకార కుటుంబీకులు మాట్లాడుతూ తమ గ్రామ పరిధిలో 79 ఎకరాల చెరువు శిఖం ఉందని అందులో తమకు చేపల వేటకు అనుమతి ఇవ్వాలని జిల్లా ఫిషరీస్ అధికారులకు, పాలెం మత్స్యకార సహకార సంఘానికి విన్నవించారు. కాగా, 1976 నుంచి పాలెం గ్రామంలోని పెంటోని చెరువు కేవలం పాలెం గ్రామంలోని మత్స్యకార కుటుంబాలకు మాత్రమే హక్కు ఉందని, కొత్తగా ఇప్పుడు గుడ్లనర్వ గ్రామస్థులకు భాగస్వామ్యం కల్పించడం అంటే ఒప్పుకునేది లేదని మత్స్యకారులు పేర్కొన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న ఫిషరీస్ శాఖ అధికారి గంగారం మాట్లాడుతూ ఇరువురి వాదనలను ఉన్నతాధికారులకు నివేదిస్తానని అన్నారు. అప్పటివరకు ఇరు గ్రామాల మత్స్యకారులు శాంతియుతంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో గుడ్లనర్వ గ్రామ మాజీ సర్పంచులు మల్లికార్జున్‌నాయక్, సురభి మహేష్‌రావు, గుడ్లనర్వ మత్స్యకార సొసైటీ సభ్యులు, పాలెం మత్స్యకార సొసైటీ సభ్యులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

పెద్దకొత్తపల్లి, అక్టోబరు 1 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సై సతీష్, హెచ్‌సీ మల్లేష్, కానిస్టేబుళ్లు సుధాకర్, మల్లేష్, వెంకటేశ్, సుధాకర్, రమేష్ తదితరులున్నారు.

మహాలక్ష్మీ సిలిండర్ పథకం ధ్రువీకరణ పత్రాలు అందజేత

కొల్లాపూర్, అక్టోబరు 1 : ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగమైన మహాలక్ష్మీ పథకం రూ.500 గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు మంగళవారం మునిసిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య, కౌన్సిలర్ ఎస్.నరసింహారావులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మునిసిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో రెండవ రేషన్‌షాపు వద్ద లబ్ధిదారులకు వారు ధ్రువీకరణ పత్రాలు అందజేసి, మాట్లాడారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మహెముదాబేగం, కౌన్సిలర్లు మేకల శిరీష, పిన్నంశెట్టి జ్యోతిశేఖర్, కాంగ్రెస్ నాయకులు, డీలర్ సాగర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

అచ్చంపేట టౌన్, అక్టోబరు 1 : మండల పరిధిలోని నడింపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలోని నాలుగో తరగతి విద్యార్థులకు గురుకుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులయ్యేందుకు కావల్సిన పుస్తకాలను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు విశ్వేశ్వరచారి సహకారంతో హెచ్‌ఎం సామేల్ అందజేశారు. విశ్వేశ్వరచారిని గ్రామస్థులు అభినందించారు.

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్‌ను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వొద్దు

కల్వకుర్తిటౌన్, అక్టోబరు 1 : భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్‌ను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వొద్దని భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని భవన నిర్మాణ సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కోసం ఏర్పాటైన వెల్ఫేర్ బోర్డు నిధులను వివిధ శాఖలకు నిబంధనలకు విరుద్ధంగా మళ్లిస్తున్నారని, కార్మికులను ఇబ్బందులకు గురిచేసే నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవద్దని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు యాదయ్య, ప్రభాకర్, కృష్ణ, బాలమల్లయ్య, రాజుగౌడు ఉన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి

కల్వకుర్తి, అక్టోబరు 1 : ఈనెల మూడు నుంచి 13వ తేదీ వరకు కల్వకుర్తి పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహించనున్న శరన్నవ రాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు కోరారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ పుస్తకాన్ని స్థానిక సభ్యులతో రమేష్‌బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు నారాయణరాజు, నితిన్‌కుమార్, సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి సహకరిస్తానన్న సీఎం

పదర, అక్టోబరు 1 : మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నివిధాల సహకారమందిస్తామని చెప్పినట్లు ఆలయ చైర్మన్ రాములునాయక్ మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. సోమవారం రాత్రి ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ ఆధ్వర్యంలో సీఎంను ప్రత్యేకంగా కలిసి ఆలయాభివృద్ధికి కావల్సిన ప్రధాన సమస్యలతో పాటు, మౌలిక వసతుల కల్పనపై డాక్యుమెంటరీ రూపంలో చూపించామన్నారు. అన్నింటికి సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. సెల్ నెట్‌వర్క్ సమస్యను వెంటనే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వానిది బుల్‌డోజర్ పాలన

» చేతనైతే అభివృద్ధిలో పోటీ పడండి

» మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



నాగర్‌కర్నూల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబరు 1 : రాష్ట్రంలో, నియోజకవర్గంలో అభివృద్ధిని మరిచి పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బుల్‌డోజర్ పాలన నడిపిస్తోందని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలలవుతున్నా చేసిందేమీ లేదన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం ప్రజలను దృష్టిని మళ్లించేందుకు హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలుస్తూ కమర్షియల్ డ్రామాలకు తెర లేపిందని ఆరోపించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో అనుభవం లేని నాయకుల పాలనలో అధికారులతో సమన్వయం కరువై అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. నియోజకవర్గంలో పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ బీఆర్‌ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని పోలీసులను హెచ్చరించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇద్దరు తండ్రీ కొడుకుల మధ్య సమన్వయమే లేనప్పుడు ప్రజల కోసం ఏం చేస్తారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో తాను చేసిన పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం తప్పితే వారు చేసిందేమీ లేదని విమర్శించారు. చైర్మన్, వైస్ చైర్మన్ లేకుండానే మునిసిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి నిధులను దుర్వినియోగం చేశారని, దీనిపై తాము కోర్టుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు

» ప్రిజం స్కూల్ వద్ద తల్లిదండ్రుల ఆందోళన

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబరు 1 : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని ఓ ఉపాధ్యాయుడు చితకబాదిన సంఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని ఈశ్వర్‌కాలనీకి అనుసరించి ఉన్న ప్రైవేటు పాఠశాల ప్రిజం స్కూల్‌లో తౌఖీర్ అనే విద్యార్థి పదో తరగతి చదువుతున్నాడు. సోమవారం తరగతి గదిలో పాఠాలు బోధిస్తుండగా విద్యార్థి తౌఖీర్ నవ్వడంతో పవన్‌కుమార్ అనే ఉపాధ్యాయుడు విచక్షణరహితంగా కర్రతో చితకబాదాడు. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల వద్ద ఆందోళన చేసి ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. అనంతరం అక్కడ్నుంచే డీఈవో గోవిందరాజులుకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పాఠశాల వద్దకు చేరుకుని తల్లిదండ్రుల ఆందోళనకు మద్దతు తెలిపారు. దీనిపై పాఠశాల ప్రిన్సిపాల్ స్పందిస్తూ జరిగిన సంఘటన తన దృష్టికి రాలేదని, విచారణ చేసి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంటానని తల్లిదండ్రులకు నచ్చజెప్పడంతో వారు ఆందోళన విరమించి అక్కడ్నుంచి వెళ్లిపోయారు.

రుణమాఫీ అమలు చేయాలి

కొల్లాపూర్, అక్టోబరు 1 : రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ అందని రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఎండి.సలీం అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో వర్దం పర్వతాలు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వేసే రైతు భరోసాను రబీ సీజన్ ప్రారంభమైనా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నగదును జమ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని ఎద్దేవా చేశారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ, జిల్లా నాయకుడు దశరథం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్త రుణాలు ఇవ్వాలి..

పెద్దకొత్తపల్లి : పంట రుణాలు మాఫీ అయిన రైతులకు వెంటనే కొత్తరుణాలు ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు పదిర భీమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పెద్దకార్పాముల పంజాబ్ నేషనల్ బ్యాంకు ముందు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పోలీసులు ధర్నా వద్దకు చేరుకొని నాయకులను స్టేషన్‌కు తరలించారు.